పెళ్లకూరు : అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గూడూరురూరల్ : వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేరిగ మురళీధర్, నాయకులు, వెంకటగిరి రూరల్ : మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి







అభివృద్ధి ప్రదాత వైఎస్సార్

ఓజిలి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి తెలిపారు. ఓజిలిలో సోమవారం వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఆయన సేవలను కొనియాడారు. 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాలు అమలుచేసి పేదల గుండె చప్పుడుగా మారారని వివరించారు. ఎంపీటీసీలు రఘురామరాజు, నవీన్, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషా, యూత్ అధ్యక్షుడు పృథ్వీకుమార్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, సుబ్బారావు, రాజారామిరెడ్డి, సురేష్‌రెడ్డి, వెంకటప్రసాద్, రాజారెడ్డి, వేణురెడ్డి, అనీల్‌కుమార్, రామయ్య పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు : దివంగత నేత వైఎస్సార్ జయంతిని రాపూరులో వైఎస్సార్ సీపీ నేతలు ఘనంగా జరుపుకున్నారు. గ్రంథాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందిరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ బుజ్జిరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, రత్నాకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రమేష్ రెడ్డి, చిన్నమస్తాన్, బాబు, కలపాటి మధుసూదన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఘని, శంకర్ పాల్గొన్నారు. పెనుబర్తిలో వైఎస్సార్ జయంతిని లీలామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీహరిరెడ్డి, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేసిన సేవలు మరవలేమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసులురాజు, వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్ తెలిపారు. సైదాపురంలో సోమవారం వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. నేతలు మాలకొండారెడ్డి, అబ్బిరాజు, రాజారెడ్డి, దయాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఆదిశేషయ్యనాయుడు, కె.మోహన్‌రావు, గోగినేని శివకుమార్, ఎంపీటీసీలు వెంకటరమణయ్య, శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులురాజు, ఉప సర్పంచ్ శివకుమార్, మాజీ ఎంపీటీసీ వెంకటకృష్ణయ్య యోగి తదితరులు పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి : పేదల సంక్షేమానికి ఎంతో కృషిచేసిన మహానీయుడు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. డక్కిలి దేవునివెల్లంపల్లి రోడ్డు సెంటరులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ శనగా వేమక్క, ఎంపీటీసీ ఎం వెంకటరమణమ్మ, నాయకులు ఎం మునిరత్నారెడ్డి, డీ రవీంద్రారెడ్డి, ఎస్ వేణునాయుడు, మురళీరెడ్డి, జీ శ్రీనివాసులురెడ్డి, వాసురెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కేశాని ప్రభాకర్‌బాబు, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట : ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సూళ్లూరుపేటలో మహానేత వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పోలూరు పద్మా మిల్టన్, చిన్ని సత్యనారాయణ, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణుయాదవ్, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణారెడ్డి, బందిలి మహేష్, పేర్నాటి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సూళ్లూరుపేట రూరల్‌లో..

సూళ్లూరుపేట రూరల్ : సూళ్లూరుపేట మండలంలోని కోటపోలూరులో మహానేత వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బద్దెపూడి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తడలో..

తడ: దివంగత మహానేత వైఎస్సార్ జయంతిని తడలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, తడ సర్పంచ్ కే ఆర్ముగం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తడకండ్రిగ పంచాయతీ, బీఎల్‌పాడు గ్రామం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ రమేష్, ఆర్‌కే సుందర్‌రెడ్డి, మునుస్వామిరెడ్డి, పరమశింరెడ్డి, శశికుమార్, వాసు మొదలియార్, మురుగన్, నాగరాజారెడ్డి, తిరుమలైరెడ్డి, అహమ్మద్ హుస్సేన్, జయకుమార్‌రెడ్డి, రాధాకృష్ణ, సుధాకర్, చిన్నప్పన్, శివకుమార్, నందారెడ్డి, ఏకయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటలో..

కోట : దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని కోట క్రాస్ రోడ్డులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, చెంచు రాఘవరెడ్డి, మొబీన్, రాధాక్రిష్ణారెడ్డి, నరమాల రమణయ్య, సాయిప్రసాద్‌రెడ్డి, షనీల్‌రెడ్డి, కస్తూరయ్య, మధురెడ్డి, ప్రసాద్‌గౌడ్, రాంబాబు పాల్గొన్నారు.

పేదల గుండె చప్పుడు రాజన్న

పెళ్లకూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు సోమవారం పెళ్లకూరులో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు అన్నదానం చేశారు. పేదల గుండె చప్పుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, నాయకులు వెంకటరత్నం, రఘునాయుడు, మోహన్‌రెడ్డి, హరిబాబురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మోహన్, సుధారాణి, బాలసుబ్రమణ్యం, రమణారెడ్డి, గోపాల్, బాలచంద్ర, అశోక్, ఆనంద్, రమణయ్య, మునిరాజ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పుల్లూరులో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, నగరి నియోజకవర్గ పరిశీలకులు చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు విద్యా సామగ్రి, స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు వెంకటేశ్వరరెడ్డి, సునీల్, మణినాయుడు, శంకరయ్య పాల్గొన్నారు.

ఊనుగుంటపాళెంలో ఎంపీపీ దాసరి అంజమ్మ, జెడ్పీటీసీ కోటయ్య, సర్పంచ్ చెంగయ్య, కోటారెడ్డి, నాగూర్‌యాదవ్ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్లపూడిలో నాయకులు సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి, పాముల సురేంద్ర గ్రామస్తులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట టౌన్ : పేదల సంక్షేమానికి కృషి చేసి వారి గుండెల్లో దేవుడుగా కొలువైన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. మహానేత వైఎస్సార్ జయంతిని నాయుడుపేటలో ఘనంగా జరుపుకున్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల మాజీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మీ, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి తదితర నాయకులతో కలిసి పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం చేశారు. పుదూరులోని వైఎస్సార్ విగ్రహానికి తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి సారథ్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుదూరు సర్పంచ్ మల్లాపు సుమతి, ఎంపీటీసీ కంచి నరసమ్మ, ఆకుతోట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. అలాగే నాయుడుపేట గడియారం సెంటర్ పోలేరమ్మ ఆలయం వద్ద గంధవళ్లి సిద్దయ్య కార్మికులతో కలిసి వైఎస్సార్‌కు నివాళులర్పించారు. అనంతరం కార్మికులకు మిఠాయిలు పంచి పెట్టారు.

వాకాడులో..

వాకాడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని వాకాడులో పీఏసీఎస్ అధ్యక్షుడు కె దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు అజిత్‌కుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, హిమకుమార్‌రెడ్డి, భార్గవ్‌రామ, జనార్ధన్‌రెడ్డి, మధురెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, రవి, విజిల్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గూడూరు పట్టణంలో..

గూడూరు రూరల్ : దివంగత నేత వైఎస్సార్ పేదల ఆత్మబంధువని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కొనియాడారు. గూడూరులోని బనిగేసాహేబ్ పేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దివంగత నేత ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో నిలిచి పోయారని గుర్తు చేశారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, చేవూరు విజయమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్‌లు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, యద్దల మధుసూదన్‌రెడ్డి, వాయిగండ్ల నాగరాజు, గూడూరు, చిల్లకూరు మండలాల నేతలు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : మహానేత జయంతిని చిల్లకూరులో మండల రైతు సలహా మండలి మాజీ అధ్యక్షుడు ఓడూరు బాలక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చినకటువపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందలూరు మదన్‌మోహన్‌రెడ్డి, ఇసనాక జయశేఖరరెడ్డి, సన్నారెడ్డి మహేష్‌రెడ్డి, దువ్వూరు మునిచంద్రారెడ్డి, గారా రామయ్య, దార్ల శీనయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు. అదే విధంగా గూడూరులో మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, నాగిశెట్టి శారదమ్మ, వైస్ ఎంపీపీ పోలుబోయిన చెంగయ్య, చిట్టేటి నారాయణ, దిలీప్‌రెడ్డి, జక్కంరెడ్డి, జనార్దనరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నక్కా రాజేష్, మల్లి రమేష్, కమ్రుద్దీన్, కొట్టు అశోక్, దువ్వూరు దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్టమూరులో...

మండలంలోని కొత్తగుంట కూడలిలో వైఎస్సార్ జయంతిని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జరుపుకున్నారు. జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, కస్తూరిరెడ్డి, రమేష్ రెడ్డి, రాజీవ్‌రామిరెడ్డి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

కలువాయిలో..

కలువాయి: పట్టణంలో దివంగత నేత వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, సర్పంచ్ దేచూరు పెంచలమ్మ, వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు పి.వెంకటకృష్ణయ్య, ఎంపీటీసీ సంకల వెంకటేశ్వర్లు, షేక్ జిలానీ, బొమ్మవరం శ్రీనివాసులు రెడ్డి, సన్నపునేని శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే కసుపూరుపల్లిలో మండల ఉపాధ్యక్షుడు పంగా పెంచలనరసారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని జరుపుకున్నారు.



కలువాయి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బాలాయపల్లిలో..

బాలాయపల్లి(సైదాపురం) : బాలాయపల్లిలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని వైఎస్సార్ సీపీ బాలాయపల్లి మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామ్మూర్తి యాదవ్, గోపాల్‌యాదవ్, కాసారం నీలకంఠం, రాజారెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లు, నరేంద్రయాదవ్, వెంకటేశ్వర్లు, లోకేష్‌నాయుడు, రత్నంరాజు, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి రూరల్ : వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వైఎస్సార్ జయంతిని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ, విప్ పి లక్ష్మి, కౌన్సిలర్ కందాటి కళ్యాణి, నారాయణ, ఆరి శంకరయ్య, జేసీఎస్ కన్వీనర్ పి.ప్రసాద్‌రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, యస్దానిబాషా, పంజాం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా త్రిభువని సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కలిమిలి రాంప్రసాద్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. తలపల మల్లికార్జున్, అల్లంసాయి, తుమ్మూరు మస్తాన్‌రెడ్డి, రాజేంద్ర, రాజేష్, తిరుమల, వేణురెడ్డి, రవిరెడ్డి, కల్లు సతీష్, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.











ఓజిలిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నేతలు, రాపూరులో నివాళులర్పిస్తున్న పాపకన్ను దయాకర్‌రెడ్డి, సైదాపురంలో కేక్‌ను కట్ చేస్తున్న రవికుమార్‌యాదవ్, తడ రోగులకు పండ్లు, రొట్టెలు ఇస్తున్న నేతలు, వెంకటగిరి రూరల్ : త్రిభువని సెంటర్‌లో అన్నదానం



కోట క్రాస్ రోడ్డులో..,



చిట్టమూరు మండలం కొత్త గుంట వద్ద..



చిల్లకూరు : చిన కటువపల్లి వద్ద..



దక్కిలి: వైఎస్సార్ విగ్రహం వద్ద..



సూళ్లూరుపేట రూరల్: కోటపోలూరులో..

క్లుప్తంగా

ప్రజల పక్షాన నిలబడతాం

నాయుడుపేట టౌన్: ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య తెలిపారు. ఆయన సోమవారం నాయుడుపేటలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నేతలు మంచి చేస్తారని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని గుర్తు చేశారు. వా సంక్షేమం కోసం పని చేయాలన్నారు. పేదల కడుపు కొట్టే విధంగా వ్యవహరిస్తే అండగా ఉండి పోరాటాలు చేస్తామన్నారు. అధికారులు కూడా ప్రలోభాలకు గురై ఇష్టారాజ్యంగా వ్యవహరించవద్దని హితవుపలికారు. అధికారం శాశ్వతం కాదని, రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా నడుచుకోవాలని సూచించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కటకం జయరామయ్య, బైనా మల్లికార్జునరెడ్డి, కట్టా భవాని శంకర్‌రెడ్డి, కలికి మాధవరెడ్డి, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, ఓట్టురు కిషోర్ యాదవ్, చదలవాడ కుమార్, పాదర్తి హరినాథ్‌రెడ్డి, గంధవళ్లి సిద్దయ్య, రాము, దార రవి, పేట చంద్రారెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి, నిడిగింటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపులకు పాల్పడొద్దు



అధికారులను అడ్డుకుంటున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య తదితరులు

నాయుడుపేట టౌన్ : ఏక పక్షంగా వ్యవహరిస్తు కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధికారులను హెచ్చరించారు. నాయుడుపేట పాత బస్టాండు నుంచి ఎల్‌ఐసీ కార్యాలయం వరకు రోడ్డు పక్కన ఆక్రమణలు ఉన్నాయి. అధికారులు సోమవారం ఐసీఐసీఐ బ్యాంక్ సమీపంలో ఉన్న నిరుపేదలు ఏర్పాటుచేసుకున్న దుకాణాలను మాత్రమే తొలగించేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య నాయకులతో కలిసి అక్కడికి చేరుకుని అధికారులను అడ్డుకున్నారు. ఆక్రమణల తొలగింపు పేరుతో పేదల కడుపు కొడతారా అని నిలదీశారు. వారికి నోటీసులు ఇవ్వకుండా ఉన్నఫళంగా దుకాణాలను తొలగిస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. జాతీయ రహదారిపై ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించాలని, కొంతమందిని మాత్రమే ఇబ్బంది పెడితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

తూతూమంత్రంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

దొరవారిసత్రం : ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను అధికారులు తూతూమంత్రంగా జరుపుతున్నారు. వివిధ శాఖల అధికారులు రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం కూడా అధికారులు సంతకాలు చేసి వెళ్లిపోయారు. కొంతమంది రెవెన్యూ సమస్యలపై అధికారులు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ శివరాజు, ఏఈలు మోహన్, కృష్ణా, ఏపీఎం పద్మావతి, ఎంఈఓ మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోండి

రాపూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం విద్యార్థులు ఈ నెల 10వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ హనుమంతయ్య తెలిపారు. కళాశాలలో బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కంప్యూటర్స్ కోర్సులు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు దాతల సహకారంతో మధ్యాహ్నం భోజన వసతి కల్పిస్తున్నట్లు వివరించారు.

లైసెన్సులు తప్పనిసరి

వెంకటగిరి రూరల్ : ఎరువుల దుకాణాలకు లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని వ్యవసాయశాఖ ఏడీఏ నాగార్జునసాగర్ తెలిపారు. ఆయన సోమవారం పలు దుకాణాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్సులు తీసుకోకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవో సుజాత పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

నాయుడుపేట టౌన్ : ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పెషల్ విజిలెన్స్ వ్యవసాయ అధికారి(ఏడీఏ) ఎస్‌పీ యల్లప్ప హెచ్చరించారు. ఆయన సోమవారం పలు దుకాణాలను తనిఖీ చేశారు. అనుమతి పత్రాలు లేని రూ.5,85,550 విలువైన పురుగు మందులను సీజ్ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని సూచించారు. లేనిపక్షంలో లైసెన్సులు రద్దు చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. విజిలెన్స్ ఎస్ఐ డి.జీవనాథం, ఉమ్మడి జిల్లాల ఏడీఏలు వీపీ ధనుంజయ రెడ్డి, ఏవో జే గణేష్ పాల్గొన్నారు.

రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు

సైదాపురం: మండలంలోని రైతులకు రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు ఏవో హైమావతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ జీలుగలు కేజీ రూ.79 కాగా రాయితీతో రూ.39.50, జనుము కేజీ రూ.84 కాగా రాయితీతో రూ.42లు, పిల్లి పెసర రూ.97 కాగా రాయితీతో రూ.48.50లకు అందజేస్తున్నట్లు తెలిపారు.

చేతుల శుభ్రతతో వ్యాధులకు చెక్

చిల్లకూరు : చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది తెలిపారు. మండలంలోని రామారెడ్డిపాళెం గిరిజన కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం వరలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్త మునికుమారి పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

చిల్లకూరు : మండలంలోని నల్లాయగారిపాళెం, చేడిమాల, గిరిజన కాలనీలలోని పాఠశాలల్లో చదువుతున్న 200 మంది విద్యార్థులకు సోమవారం చేడిమాలకు చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు విద్యా సామగ్రి అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు రాజనేని పిచ్చయ్య నాయుడు మాట్లాడుతూ తన కుమారుడు శ్రీనివాసులు ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా ప్రతి ఏటా పేద విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం

పెళ్లకూరు: చిల్లకూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామన్నారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

జీవో రాలేదని ఇసుక లోడింగ్ నిలిపివేత

దొరవారిసత్రం : రాష్ట్రంలో ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తొలిరోజే ఇసుక సరఫరాకు జీవో రాలేదని పేర్కొంటూ ఉసూరుమనిపించింది. దీంతో ఇసుక కోసం మావిళ్లపాడు గ్రామ సమీపంలో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ వద్దకు వచ్చిన వారు నిరుత్సాహంతో వెనుదిరగాల్సి వచ్చింది. గత ప్రభుత్వంలో మావిళ్లపాడు స్టాక్ పాయింట్ వద్ద ప్రస్తుతం 465 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీన్ని సరఫరా చేసే క్రమంలో ఇసుక ప్రారంభానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వస్తారని టీడీపీ నాయకులు సోమవారం హడావుడి చేశారు. అలాగే అధికారులు కూడా అక్కడికి చేరుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి ఇసుక ఇస్తామని అధికారులు ప్రకటించడంతో సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం తదితర మండల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్ లారీలు పాయింట్ వద్దకు చేరుకున్నాయి. ఉదయం 11 గంటల వరకు వేచి చూసినా ఎమ్మెల్యే రాలేదు. చిరకు ఇసుక విధానంపై ప్రభుత్వం నుంచి జీవో రాలేదని అధికారులు చెప్పి ఒకరి తరువాత ఒకరు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో ఇసుక కోసం వచ్చిన వారు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. మళ్లీ మధ్యాహ్నం 2.30 గంటలకు ఎమ్మెల్యే ఇసుక సరఫరా ప్రారంభానికి వస్తారని అందరూ చెప్పడంతో నాయకులు, వివిధ శాఖల అధికారులు అక్కడికి చేరుకున్నారు. సాయంత్రం అయినా ఎమ్మెల్యే రాలేదు.

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

రాపూరు: బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని సిద్ధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు తెలిపారు. ఆయన సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సిద్ధవరంలో నేను బడికిపోతా కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ప్రతి చిన్నారినీ బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, ఇందిరమ్మ, గౌస్‌మొహిద్దీన్, షకీలా, కృష్ణ, రియాజ్, రమేష్, హరిప్రసాద్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



సిద్ధవరంలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

గూడూరు రూరల్ : ప్రజల సమస్యలకు సత్వరం పరిష్కారం చూపాలని గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ ఆదేశించారు. ఆయన సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణ, రూరల్, చిల్లకూరు మండలాల ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై సుమారు 500లకు పైగా అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ప్రభుత్వాస్పత్రి తనిఖీ

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిని సోమవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న విధానంపై తెలుసుకునానరు. ఎక్స్‌రే ప్లాంట్, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఆమె వృత్తి రీత్యా డాక్టర్ కావడంతో కొంతమంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

రైతు సమస్యలకు పరిష్కార వేదికలు

సూళ్లూరుపేట రూరల్ : రైతుల సమస్యల పరిష్కారానికి మంగళవారం నుంచి ప్రత్యేక పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నట్లు ఏడీఏ అనిత తెలిపారు. ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కిసాన్ పథకం కింద రైతులకు ఏటా రూ.6 వేలు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని, కొంత మందికి నగదు జమకానట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో తమ కార్యాలయంలో మంగళ, బుధవారాలు పత్యేక పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. రైతులు పొలాలకు సంబంధించిన పత్రాలు, ఆధార్, బ్యాంకు పుస్తకాలు తీసుకుని రావాలని సూచించారు.

శ్రీసిటీ కూడలి వద్ద వంతెన!

తడ: జాతీయ రహదారి నుంచి శ్రీసిటీ సెజ్‌లోకి ఇబ్బందులు లేకుండా వాహనాలు రాకపోకలు సాగించేందుకు వంతెన నిర్మాణానికి అనువైన స్థలాన్ని హైవే అధికారులు సోమవారం పరిశీలించారు. ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో హైవేపై వంతెన నిర్మించాలని శ్రీసిటీ ఎండీ రవిసన్నారెడ్డి పలుమార్లు అధికారులకు విన్నవించారు. ఈ క్రమంలో సైట్ ఇంజినీర్‌లు రోహిత్, మహేష్, కేశవరెడ్డి స్థలాన్ని పరిశీలించారు. శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద కిలో మీటరు మేర వంతెన ఏర్పాటు చేయడం ద్వారా చెన్నై, కోల్‌కతా రోడ్డులో వెళ్లే వాహనాలకు, శ్రీసిటీ నుంచి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవు. వంతెన ఏర్పాటువల్ల కలిగే లాభాలను తడ, తడకండ్రిగ సర్పంచ్‌లు కే ఆర్ముగం, తుమ్మా శశికుమార్ వివరించారు.

దందాలు అనేది వట్టి ప్రచారమే...

సూళ్లూరుపేట : 'ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా కాలేదు. విధివిధానాలు కూడా రాలేదు. అప్పుడే దందాలు ఎలా చేయగలం? పార్టీలో కొంతమంది పనిగట్టుకుని అభూత కల్పనలతో ప్రచారం చేస్తున్నారు' అని టీడీపీ నాయకుడు నెలవల సుబ్రమణ్యం తెలిపారు. ఆయన సోమవారం ఫోన్‌లో సాక్షితో మాట్లాడారు. తన కుమార్తె నెలవల విజయశ్రీ కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిందని, ఆమెకు అవగాహన వచ్చేంత వరకు చేదోడు వాదోడుగా ఉన్నామన్నారు. దందాలు చేసే అంత నియోజకవర్గం ఇది కాదన్నారు. ఇక్కడ స్నేహపూర్వక రాజకీయం వుంటుందని చెప్పారు. తనపై లేనిపోని ఆరోపణలు చేసేవారి మాటలు ఎవరూ పట్టించుకోవద్దని చెప్పారు. ఉద్యోగుల బదిలీలు ప్రభుత్వ పరిధిలోనే వుంటాయని, తమ పరిధిలో వుండవని చెప్పారు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన తన కుమార్తె విజయశ్రీకి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.